క్లుప్తంగా

క్షీరాభిషేకం



డోర్నకల్ : మండలంలోని గుర్రాలకుంట గ్రామపంచాయతీ పరిధిలోని టేకులతండాలో గురువారం గిరిజనులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని గిరిజనులు సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

కేసముద్రం : ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషన్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్ వారి మిషన్ విద్య విజ్ఞాన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వహించారు. అనంతరం పాలిటెక్నిక్, ఇంటర్, సీఓఈ పరీక్షలు రాసే విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను గురువారం పంపిణీ చేశారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి..

మహబూబాబాద్ రూరల్ : తెలుగు సమితి ఆఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్ జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రూ.12 వేల విలువగల పరీక్ష సామగ్రిని బహూకరించారు.

విద్యతోనే భవిష్యత్

కురవి : విద్యతోనే సమాజంలో గౌరవం పెరుగుతుందని సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. గురువారం సీరోలు మండలం కాంపల్లి జెడ్పీ హైస్కూల్ ఆవరణలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ఆదేశాల మేరకు ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఏఐటీయూసీ గెలుపుపై హర్షం

నెహ్రూసెంటర్ : సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ గెలుపొందింది. కాగా ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.అజయ్‌సారథిరెడ్డి, రేషపల్లి నవీన్ గురువారం హర్షం వ్యక్తం చేశారు.

సామర్థ్యాలను మెరుగుపర్చాలి

తొర్రూరు : విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ నోడల్ అధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు. డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం బుచ్చయ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠాలు సులువుగా అర్థమయ్యేలా బోధించినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమన్నారు.

ఎఫ్ఎల్ఎన్‌పై సమీక్ష

కురవి : మండలంలోని జెడ్పీ హైస్కూల్‌లో కురవి, సీరోలు మండలాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి కార్యక్రమాలపై గురువారం సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో కురవి, సీరోలు నోడల్ అధికారులు బి.బాలాజీ, లచ్చిరాం నాయక్, కురవి హైస్కూల్ హెచ్ఎం ఎండీ వాహిద్ పాల్గొన్నారు.

అనాథలను ఆదుకోవాలి



మహబూబాబాద్ : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి జన్మదినం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆశా భవన్ చిల్డ్రన్స్ హోమ్‌లో కేక్ కట్ చేసి పిల్లలకు దుప్పట్లు, సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తస్లీమా మాట్లాడుతూ.. అనాథలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ, ప్రకాష్, సుధాకర్, ఆశ్రమ నిర్వాహకుడు విజయ్‌కుమార్, వెంకన్న పాల్గొన్నారు.

భూవివాదంపై సర్వే

డోర్నకల్ : మండలంలోని గొల్లచర్లలో 352వ సర్వే నంబర్‌లో నెలకొన్న భూవివాదంపై రెవెన్యూ అధికారులు గురువారం సర్వే నిర్వహించారు. కాగా ఇక్కడ ఖబ్రస్థాన్ ఉందని ముస్లింలు, తమకు వారసత్వంగా వచ్చిందంటూ గ్రామానికి చెందిన కొడవండ్ల శ్రీనివాస్ సోదరులు వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ, వక్ఫ్ బోర్డు అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టారు. ఆర్ఐ రామ, సర్వేయర్ వెంకన్న వివాదస్పద భూమి వద్ద విచారణ జరపగా ఇరువర్గాలు ఘర్షణ పడటం, ప్రజాపాలన జరుగుతుండటంతో అధికారులు విచారణ వాయిదా వేశారు.

సమగ్ర విచారణ చేయాలి

భూముల ఆక్రమణపై సమగ్ర విచారణ చేసి తమకు న్యాయం చేయాలని గొల్లచర్ల గ్రామానికి చెందిన కొడవండ్ల శ్రీనివాస్, గిరి, పరుశురాం, వేణు, వెంకన్న, వీరన్న కోరారు. తమకు వారసత్వంగా వచ్చిన భూమిలో ఎకరం వరకు భూమిని కొంతమంది ఉద్దేశపూర్వకంగా రెవెన్యూ రికార్డులను మార్చి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.



తొర్రూరు: దరఖాస్తులు స్వీకరిస్తున్న చైర్మన్, కమిషనర్



మహబూబాబాద్: దరఖాస్తులు స్వీకరిస్తున్న రామ్మోహన్‌రెడ్డి



మరిపెడ రూరల్: దరఖాస్తును పరిశీలిస్తున్న ఆర్డీఓ నర్సింహారావు



డోర్నకల్: దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ కమిషనర్

'ప్రజాపాలన'తో అర్హులకు న్యాయం

ప్రజాపాలనలో స్వీకరిస్తున్న దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలించి అర్హులకు న్యాయం జరిగేలా చూస్తోందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తు పత్రాలు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, రేవంత్‌రెడ్డి పాలనలో అందరికి సముచిత న్యాయం జరుగుతుందన్నారు.ఆయా కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



నర్సింహులపేట: ప్రజా పాలన దరఖాస్తు పత్రాన్ని అందజేస్తున్న ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్



గంగారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు



చిన్నగూడూరు: పరిశీలిస్తున్న డీపీఓ హరిప్రసాద్



కేసముద్రం: సబ్‌స్టేషన్‌తండాలో ఎంపీపీ, జెడ్పీటీసీ



దంతాలపల్లిలో..



కురవి: ఎల్కచెట్టు తండాలో..



మహబూబాబాద్ రూరల్ : సాదుతండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



గూడూరు: జగన్నాయకులగూడెంలో..



కొత్తగూడ: పరిశీలిస్తున్న గూడూరు సీఐ ఫణీధర్



డోర్నకల్: పాత ముబ్బతండాలో..



మరిపెడ రూరల్: ధరావత్ తండాలో..



బయ్యారం: బాల్యాతండాలో..



మహబూబాబాద్: 22 వ వార్డులో..



నెల్లికుదురు: పెద్దతండాలో..



గార్ల: పినిరెడ్డిగూడెం గ్రామసభలో ..



తొర్రూరు రూరల్: దరఖాస్తు స్వీకరిస్తున్న యశస్వినిరెడ్డి

సంక్షిప్త సమాచారం

విద్యతోనే సమాజంలో గుర్తింపు

మహబూబాబాద్ అర్బన్ : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసి మాట్లాడారు.

ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్ జతచేయాలి

మహబూబాబాద్: ప్రజా పాలన దరఖాస్తులకు కేవలం ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను జత చేస్తే చాలని తహసీల్దార్ భగవాన్‌రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. చాలా మంది తెలియక కులం, ఆదాయం, నివాసం పత్రాలు జత చేస్తున్నారన్నారు. వాటి కోసం మీసేవ కేంద్రాల వద్ద ప్రజలు బారులుదీరుతున్నారని పేర్కొన్నారు.

అభినందన

కేసముద్రం : కేసముద్రంవిలేజ్‌లోని జెడ్పీ హైస్కూల్‌కి చెందిన విద్యార్థిని రాజేశ్వరి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం కొత్త జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం విద్యార్థిని, పీఈటీని ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక

గంగారం : మండలంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం యాకలక్ష్మి, డీడీ ఈసం నాగేశ్వర్ రావు గురువారం తెలిపారు.

గుంతల పూడ్చివేత

బయ్యారం : మండలంలోని ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిపై కొత్తపేట సబ్‌స్టేషన్ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న గుంతలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గురువారం కంకరతో గుంతలను పూడ్చివేశారు.

కాల్వను పూడ్చిన అధికారులు

నెల్లికుదురు : ఇనుగుర్తి మండలంలోని మీఠ్యతండా పరిధిలో మర్రికంట తండాలో రెండు నెలల క్రితం గండి పడిన కాల్వను గురువారం ఎస్సారెస్పీ అధికారులు పూడ్పించారు. దీంతో రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్‌స్తంభాన్ని ఢీకొన్న ట్రాక్టర్



గార్ల : మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామ మలుపు వద్ద బుధవారం తెల్లవారుజామున అతివేగంతో వెళ్తున్న ట్రాక్టర్ విద్యుత్‌స్తంభాన్ని ఢీకొంది. దీంతో స్తంభానికి ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ ధ్వసమై, విద్యుత్ స్తంభం విరిగి ట్రాక్టర్ ఇంజన్‌పై పడిపోయింది. ఏఈ మహేంద్రబాబు సంఘటన స్థలాన్ని సందర్శించారు. స్తంభం విరిగిపోగా, ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతినడంతో రూ.50,000 నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై ఎస్ జీనత్‌కుమార్ సందర్శించారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

పెద్దవంగర : మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన ఎరుకలి సోమక్క రాములు దంపతులు వయోభారంతో ఐదు రోజుల వ్యవధిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గురువారం బాధిత కుటుంబ సభ్యుల పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకు అండాగా ఉంటానని భరోసా ఇచ్చారు.

పరామర్శ

కురవి : సీరోలు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ వి.వెంకటరెడ్డిని గురువారం రాత్రి డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ పరామర్శించారు.

ఆర్థికసాయం

గూడూరు : మండల కేంద్రానికి చెందిన పాండవుల ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా 1994–95 సంవత్సరంలో పదో తరగతి చదివిన బాల్యమిత్రులు తమ వంతు సాయంగా గురువారం రూ.20 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బాలరాజు, శ్రీకాంత్, ముత్యం శ్రీనివాస్‌గౌడ్, చంద్రమౌళి, స్వామి, రత్నం, శ్రీరాములు, వెంకన్న పాల్గొన్నారు.

ఆదుకోవాలని డీఎంకు వినతి

తొర్రూరు : ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు ప్రయాణంతో అద్దె బస్సులు రిపేర్లకు వచ్చి నష్టపోతున్నామని, ప్రభుత్వం ఆదుకోవాలని అద్దె బస్సుల యజమానుల సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షుడు మారిపల్లి రాంరెడ్డి అన్నారు. అద్దె బస్సుల సమస్యలపై గురువారం డివిజన్ కేంద్రంలో ఆర్టీసీ డీఎం పరిమళకు వారు వినతిపత్రం అందజేశారు.

ఆయుష్మాన్‌భవ కార్డు పై అవగాహన

దంతాలపల్లి : మండలంలోని పెద్దముప్పారంలో గురువారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో పల్లెదవాఖాన వైద్యులు వాణి ఆయుష్మాన్‌భారత్ కార్డుపై అవగాహన కల్పించారు.

రాములోరి అక్షింతలకు పూజలు

కురవి/ గూడూరు/ మహబూబాబాద్ రూరల్ / గార్ల/ కేసముద్రం : అయోధ్యలోని రామజన్మభూమి మందిరం నుంచి ఆయా మండల కేంద్రాలకు అక్షింతలు(అక్షతలు), భవ్యరామ మందిరం ఫొటోలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులు శోభాయాత్ర నిర్వహించి పూజలు చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



మహబూబాబాద్ రూరల్ : కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిన భరత్ చందర్‌రెడ్డి, మురళీనాయక్



తొర్రూరు: కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నాయకులు



గూడూరు: జెండా ఆవిష్కరిస్తున్న వెంకన్న

మహబూబాబాద్ అర్బన్ : మహబూబాబాద్ రూరల్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లిలో గురువారం డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు.

మరిపెడ రూరల్ : మరిపెడ మండలంలోని తానంచర్ల, దంట్లకుంటతండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఆపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు. నాయకులు పురుషోత్తం రెడ్డి, భూక్య వెంకన్న, సోమ నాయక్, పూజ నాయక్, మహేష్, ప్రసాద్, రెడ్యానాయక్, రెడ్డి, వీరన్న, బాలాజీ, రాజునాయక్, సుధాకర్, వీరన్న, రవీందర్, ప్రభాకర్, సురేష్ పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధుగౌడ్, చంటి స్వామి, ఆర్రెం వీరస్వామి, కొమ్మాలు, ఐలబోయిన సమ్మక్క, పానుగంటి వీరస్వామిగౌడ్, ఎలమండల శ్రీనివాస్, రసూల్, శివ, నాగరాజు, ముత్యం లక్ష్మీనారాయణ, రాములు, సురేందర్,మనోజ్, రాజు పాల్గొన్నారు.

కురవిలో..

కురవి : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజనీకాంత్, మండల ఉపాధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్, నాయకులు ఎర్ర నాగేశ్వర్‌రావు, ఎస్.రాజేందర్‌కుమార్, బానోత్ రమేష్, బాదావత్ రామునాయక్, మోహన్‌రావు, సీరోలు మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, ఇస్లావత్ సుధాకర్, జైల్‌సింగ్,లక్ష్మణ్, వుడుగుల వెంకన్న పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్ : డోర్నకల్‌తో పాటు పలు గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బాపూజీనగర్‌లో వార్డు కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మిశ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కాలా సుమేర్‌చంద్‌జైన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. నాయకులు ఎల్లావుల హరికృష్ణ, మాదా శ్రీనివాస్, తారాచంద్, ఎస్ వెంకటేశ్వర్లు, రెడ్డెబోయిన శంకర్, రెడ్డెబోయిన భాస్కర్, ఖాదర్‌బాబా, సమ్మయ్య, రెడ్డెబోయిన శంకర్, బడేటి రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

బయ్యారంలో..

బయ్యారం : మండలంలోని బయ్యారం, గంధంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ నాయకులు నిర్వహించారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో రెండు వర్గాల నాయకులు గురువారం వేర్వేరుగా నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, జిల్లా నాయకుడు కాసం లక్ష్మారెడ్డి వర్గం నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండాను ఎగుర వేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు హెచ్.వెంకటేశ్వర్లు వర్గం రంగనాయక స్వామి ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

కొత్తగూడలో..

కొత్తగూడ : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ బానోతు విజయ, జెడ్పీటీసీ సభ్యురాలు పుష్పలత కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. చల్లా నారాయణరెడ్డి, రూప్‌సింగ్, మొగిళి, ఉల్లంగుల రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల : మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి, జిల్లా నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, భూక్య నాగేశ్వరరావు, సుందర్, మండా రాముగౌడ్, వీర్యానాయక్, యాకూబ్ పాషా, వెంకటేశ్వర్లు, బాబు, గంగ, కోల కుమార్ గౌడ్, వీరస్వామి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు : మండల కేంద్రంలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్‌తో కలిసి పార్టీ మండల అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వల్లూరి కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే

తొర్రూరు/తొర్రూరు రూరల్: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో, మండలంలోని ఫత్తేపురంలో గురువారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితో కలిసి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు.

రెడ్యాలలో..

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆ పార్టీ మండల నాయకులు నర్సింగ శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెంబారపు సత్తిరెడ్డి, కుడుముల సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బొంగు మల్లయ్య, ఐలబోయిన సూరయ్య నిర్వహించారు.

కేసముద్రంలో..

కేసముద్రం : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, అమీనాపురంలో ఆపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోత్ భట్టు నాయక్ పార్టీ జెండా ఆవిష్కరించారు.

గంగారంలో..

గంగారం : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

దందాపై ఉక్కుపాదం మోపాలి

నర్సింహులపేట : చీకటి దందా (ఇసుక, నల్లబెల్లం , గంజాయి)పై ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్ ఆదేశించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం గురువారం మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. శివాలయం, వేంకటేశ్వరస్వామి, నర్సింహస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకుల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక తరలింపు, నల్లబెల్లం రవాణా, గంజాయి విక్రయాలను తక్షణమే నియంత్రణ చేయాలని, నియంత్రించడానికి పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు తెలిపారు. నర్సింహులపేటకు పెద్ద చెరువు కాల్వ, గురుకులం



సభలో మాట్లాడుతున్న రామచంద్రునాయక్

ను తరలించాలని, పీహెచ్‌సీ ఏర్పాటు చేసి డాక్టర్‌ను నియమించాలని పలువురు ఎమ్మెల్యేకు విన్నవించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, సర్పంచ్ సామిరెడ్డి, శంకర్, ఎంపీటీసీలు జినుకల అనురాధ, సతీష్, సత్యనారాయణ, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఫొటోలు తారుమారు



గార్ల /బయ్యారం: గార్ల మండలంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలో అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఫొటో బదులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఫొటో ముద్రించడంతో కాంగ్రెస్ నాయకులు అధికారులపై మండిపడ్డారు. ప్రజాపాలనలో తొలిరోజు గార్ల మండలంలోని సత్యనారాయణపురం, పినిరెడ్డిగూడెం, గోపాలపురం, చిన్నబంజర గ్రామసభల్లో అధికారులు కనీసం ఫొటోలు కూడా చూడకుండా ఫ్లెక్సీలు పెట్టారు. స్పందించిన ఎంపీడీఓ రవీందర్ వెంటనే ఫ్లెక్సీలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఫొటో ఉన్న చోట వైట్ పేపర్‌ను అంటించాలని అన్ని గ్రామసభల పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అలాగే బయ్యారం మండలం బాల్యాతండాలో మధ్యాహ్నం నిర్వహించిన ప్రజాపాలన సభలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఫొటో కనపడకుండా పేపర్ వేసి కార్యక్రమాన్ని ముగించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మహబూబాబాద్:
9010144453
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
ఐ. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646